ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXVI/30/2025

రాష్ట్ర రైతాంగానికి

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 16.04.2025 (బుధవారం) నుండి 20.04.2025 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

**గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 36 నుండి 42 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి**

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఇదు రోజులలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 37 నుండి 42 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

హెచ్చరిక:

మొదటి రోజు: **రాష్ట్రంలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి.మీ.) తో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.**

రెండవ రోజు: **హెచ్చరికలు లేవు**

ముడవ రోజు: **హెచ్చరికలు లేవు**

నాల్గవ రోజు: **హెచ్చరికలు లేవు**

ఐదోవ రోజు: **హెచ్చరికలు లేవు**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాష్ట్రంలో అక్కడక్కడ ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల క్రింద నిలబడరాదు మరియు పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల క్రింద ఉంచరాదు.
- ఉరుములు మరియు మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంబాలు, విద్యుత్ తీగలు మరియు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను
- తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను (వరి, మొక్కజొన్న, శనగ, పెసర, మినుము, జొన్న, పొద్దుతిరుగుడు మరియు నువ్వులు మొదలగు పంటలు) ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- వర్ష సూచనలున్నందున తాత్కాలికంగా పురుగు మందుల పిచికారి చేయడం వాయిదా వేసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో పచ్చిమేత కొరకు పశుగ్రాస పంటలుగా జొన్న మరియు మొక్కజొన్న పంటలను వేసుకోవచ్చును, తక్కువ నీటి వసతి గల ప్రాంతాలలో పశుగ్రాస పంటలుగా సజ్జ మరియు బొబ్బర్ల పంటలను వేసుకోవచ్చును.

**వడగళ్ళ వాన మరియు అధిక వర్షాలు కురిసిన ప్రాంతపు రైతులు పాటించ వలసిన యాజమాన్య పద్ధతులు**

- అధిక వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలంనుండి నీటిని తీసివేసిన తరువాత పంట త్వరగా కోలుకోనుటకు 2% యూరియా లేదా 1% పొటాషియం నైట్రేట్ ద్రావణంను పంటపై పిచికారి చేయాలి.

- అధిక వర్షాల వలన శాకీయ దశలో ఉన్న కూరగాయ పంటలలో నష్టం ఎకువగా సంభవించినట్లయితే తిరిగి మొక్కలను నాటుకోవాలి.
- పడిపోయిన మొక్కజొన్న పచ్చి కంకి దశలో ఉనట్లయితే కంకులను కోసి పచ్చి కంకులుగా మార్కెట్లో అమ్ముకోవాలి.
- అధిక వర్షాలు కురిసిన ప్రాంతాలలో వరి పంటలో అగ్గి తెగులు మరియు గింజమచ్చ తెగులు ఆశించే అవకాశం కలదు. కావున తెగుళ్ళ ఉధృతి గమనించినట్లయితే 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టేబుకొనజోల్ + ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ లేదా 2.5 గ్రా. ట్రైసైక్లాజోల్ + మాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మామిడి తోటలో పడిపోయిన కాయలను సేకరించి మంచిగా ఉన్న కాయలను మార్కెట్ కు తరలించాలి. పగిలి పోయిన కాయలను అలాగే తోటలో వదిలేసినట్లయితే తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నది.
- మామిడిలో కాయమచ్చ తెగులు గమనించినట్లయితే 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వరి

- ప్రస్తుతం నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతల వలన వరిలో ఆకునల్లి మరియు కంకినల్లి ఆశించే అవకాశం ఉన్నది. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫెన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి (కంకిపెన్ను 10 శాతం కన్న తక్కువ ఉన్నప్పుడు మందుల పిచికారి చేసుకోవాలి, కంకిపెన్ను 10 శాతం కన్న ఎక్కువ పైకి వచ్చినట్లయితే మందుల పిచికారి చేసినచో దిగుబడి తగ్గుతుంది).
- వరిలో సుడిదోమ గమనించడమైనది. ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు, ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ @ 1.5గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మొక్కజొన్న

- పంట పక్వ దశ నుండి కోత దశలో ఉంది

జొన్న

- ఇటీవల కురిసిన అకాల వర్షాల వలన జొన్నలో గింజ బూజు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వేసవి వేరుశనగ

- ప్రస్తుత పరిస్థితులలో వేరుశనగలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు ఇనొసైక్లోసేరం 1మి.లీ. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వేరుశనగలో తుప్పు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 2గ్రా. మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వేరుశనగలో టిక్కాఆకుమచ్చ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.0 మి.లీ. టేబ్యుకోనజోల్ లేదా 2 గ్రా. క్లోరోథాలోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## వేసవి నువ్వులు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నువ్వుల పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 3 గ్రా. నీటిలో కరిగే గంధకము మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత పరిస్థితులలో నువ్వుల పంటలో వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. నివారణకు కార్బండిజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళను తడపాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వెర్రి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - తెగులు ఆశించిన మొక్కలను తీసివేయాలి
  - ఈ తెగులు పచ్చదీపపు పురుగులు ద్వారా ఆశిస్తుంది. పచ్చదీపపు పురుగు నివారణకు, 2 డైమిథోయెట్ లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వేసవి పెసర మరియు మినుము

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుములో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నది. పురుగు గమనించినట్లయితే నివారణకు, 2.5 మి.లీ. క్లోర్ పైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ లేదా 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినుము పంటలో బూడిద తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 0.5 గ్రా. మైక్లోబుటానిల్ లేదా 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పెసర మరియు మినిములో పల్లాకు తెగులు ఆశించుటకు అనుకూలం. ఒకవేళ తెగులు కొన్ని మొక్కలకు మాత్రమే సోకినట్లయితే తెగులు సోకిన మొక్కలను పొలం నుండి పీకి కాల్చి వేయవలెను.
  - ఎకరాకి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చి తెల్లదోమ ఉధృతిని నివారించవలెను.
  - పల్లాకు తెగులు ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, తెగులు ఉధృతి పెరిగి వ్యాప్తి చెందకుండా నివారించడానికి 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 1.5గ్రా. డైఫెన్ థైయూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## వంగ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

## మిరప

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత) తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు
  - వ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి
  - పొలం లో కలుపు మొక్కలను నివారించాలి.
  - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
  - నివారణకు 1.5 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ లేదా 1.0 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ + ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో కొమ్మ ఎండు మరియు కాయకుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా. థయోమిథాక్సాం లేదా 1 గ్రా. డైఫెన్ థయురాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## టమాట

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1మి.లీ. నోవల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు (భూమిలో అధిక తేమ శాతం) టమాటలో ఫ్యుజేరియం ఎండు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదల్ల చుట్టూ పోయాలి.

## తీగజాతి కూరగాయలు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీగజాతి కూరగాయల పంటలలో పండు ఈగ ఆశించుటకు అనుకూలం. నివారణకు 2మి.లీ. మలాథియాన్ లేదా 2మి.లీ ప్రోఫెనోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మామిడి

- కాయ కోతకు 15 రోజుల ముందుగా నీటితడులు అందించడం నిలిపివేయాలి.
- తరచుగా పండు ఈగ గమనించే మామిడి తోటలలో కాయ అభివృద్ధి దశ నుండి పక్వానికి వచ్చే దశలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు

- తోటలను శుభ్రంగా ఉంచవలెను
- పండు ఈగ సోకిన కాయలను / పండ్లను ఏరి నాశనం చేయాలి.
- 10000 పి.పి. యం వేప నూనెను పిచికారి చేయాలి.
- పండుఈగ ఎరలను (2 మి.లీ. మలాథియాన్ + 2 మి.లీ. మిథైల్ యూజినాల్ మందును లీటరు నీటికి కలిపి) ఒక్కొక్క ప్లాస్టిక్ కంటైనర్ లో 200మి.లీ. ఉంచి ఎకరాకి 6 చొప్పున చెట్టు కొమ్మలకు వ్రేలాడదీయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో బూడిద తెగులు మరియు తేనెమంచు పురుగు కారణంగా మసి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - తోట చుట్టూ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.
  - ఎకరాకి 40 పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలి.
  - పూమొగ్గ దశలో ఒకసారి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3మి.లీ. + అజాడిరక్టిన్ 1500పి.పి.యం @ 5మి.లీ. + హెక్సాకోనజోల్ @ 2మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar,
Hyderabad-30.

Bulletin No. XXXVI/30/2025

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 16.04.2025 (Wednesday) TO 20.04.2025 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 36°C to 42°C and 22°C to 27°C respectively.

Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains or thundershowers very likely to occur at isolated places over different parts of the state during next five days at isolated places over Telangana. The maximum and minimum temperatures are likely to range between 37°C to 42°C and 24°C to 29°C respectively.

**Warning:**

**Day 1:** Thunderstorm accompanied with Lightning and gusty winds (30-40 kmph) very likely to occur at isolated places in Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda, Rangareddy, Hyderabad, Medchal Malkajgiri, Vikarabad districts of Telangana.

**Day 2:** Nil

**Day 3:** Nil

**Day 4:** Nil

**Day 5:** Nil

## Weather based Agromet Advisories

- In view of the thunderstorms accompanied with lightening forecast, farmers are advised not to stand under the trees and don't allow the Cattle / Goats / Sheeps to take shelter under trees.
- In view of the thunderstorm accompanied with lightning forecast, move away from water bodies, electric poles and wires.
- In view of light to moderate rainfall forecast, transport the harvested produce (Rice, Maize, Bengalgram/Chickpea, Greengram, Blackgram, Jowar, Sunflower and Sesamum etc., ) to the safe places or cover with tarpaulins.
- In view of rainfall forecast temporarily postpone the sprayings of pesticides.
- Take up sowing of fodder Jowar and Fodder Maize for green fodder where ever sufficient water is available and Fodder Bajra and Fodder Cowpea in less water available areas.

**Post Hailstorm and Heavy Rainfall Management Strategies**

- Immediately after draining out excess water from the field spray 2% Urea or 1% $KNO_3$ or 1% any other specialty fertilizers to recoup the crop from excess soil moisture stress.
- If the crop is at vegetative stage and damage is severe advised to go for replanting of vegetables.
- If maize crop is damaged at cob development stage, advised to harvest the cobs as green ears and sell it in the market.
- After receipt of heavy rains, there is a possibility of incidence of neck blast and grain discoloration in rice. Monitor the crop if incidence is noticed spray Propiconazole @ 1 ml or Tebuconazole + Trifloxystrobin @ 0.4 g or Tricyclazole + Mancozeb @ 2.5g per liter of water.
- Collect the fallen mango fruits and transport to the market or process them into a value added products. Otherwise diseases may spread due to rottening of the fallen fruits.
- If incidence of leaf spots on fruits is noticed in mango, spray Carbendazim @ 1 g per liter of water.

## Paddy

- Prevailing weather conditions are congenial for the incidence of Panicle Mite in rice. To control, spray Dicofol @ 5 ml or Spiromesifen @ 1 ml per liter of water (spray should be done at jest at panicle emergence stage i.e., less than 10%. If it is more than 10% the yield will be reduced).
- Prevailing weather conditions are congenial for incidence of BPH in Rice. To control spray Acephate + Imidachloprid @ 1.5 g per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.5 g or Isoprothiolane @ 0.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem Borer in rice. To control, spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at Tiller Initiation to Tillering stage in endemic areas.

## Maize

- Crop is at Physiological Maturity to Harvesting Stage

## Sorghum

- Due to untimely recent rains incidence of Grain Mould in Sorghum. To control, spray Propiconazole @ 1 ml per liter of water.

## Summer Groundnut

- Prevailing weather conditions are congenial for incidence of sucking pests in groundnut. To control, spray Acetamiprid @ 0.3 g per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Incidence of Rust in Groundnut. To control, spray Chlorothalonil @ 2 g or Mancozeb @ 2g per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Tikka Leafspot in groundnut. To control, spray Tebuconazole @ 1.0 ml or Chlorothalonil @ 2.0 g per liter of water.

## Summer Sesamum

- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew in Sesamum. To control, spray Myclobutanil @ 1g or Wettable Sulphur @ 3 g per liter of water.
- The Prevailing weather conditions are favorable for Dry root rot in Sesamum. Soil drenching with Carbendazim @ 1 g/l around the infected plants.
- Prevailing weather conditions are congenial for the incidence of Phyllody in late sown Sesamum. To control,
  - Up root the affected plants.
  - Spray Dimethoate @ 2ml or Imidachloprid @ 0.3 ml per liter of water to control Jassids.

## Summer Greengram and Blackgram

- Prevailing weather conditions are congenial for the incidence of Maruca. If noticed, to control spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Powdery Mildew in Greengram and Blackgram. To control, spray Myclobutanil @ 0.5g or Carbendazim @ 1 g per liter of water twice at 10-15 days interval.
- Prevailing weather conditions are congenial for the incidence of Yellow Vein Mosaic Virus in Greengram and Blackgram. If few plants affected then advised to up root the affected plants.
  - Install 10 yellow sticky traps per acre.
  - Initially advised to spray Neem oil @ 5ml per liter of water.
  - To control further spread advised to spray Acetamiprid @ 0.2 g or Diafenthiuron @ 1.5 g per litre of water to control the insect vector.

## Brinjal

- Prevailing weather conditions are congenial for the incidence of shoot and fruit borer. To control, install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.

## Chillies

- Prevailing weather conditions are congenial for the incidence of Gemini virus in chillies. To control
  - Advised to uproot the affected plants.
  - Advised to remove the weeds in and around the fields.
  - Arrange yellow sticky traps 8-10 per acre.
  - Advised to spray Pyriproxyfen @ 1.5 ml or Pyriproxyfen + Fenpropathrin @ 1.0 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Dieback and Fruit Rot in Chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.

## Tomato

- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera in Tomato. To control, spray Novaluron @ 1 ml per liter of water.
- Prevailing weather conditions (higher soil moisture conditions) are congenial for the incidence of Fusarium Wilt in Tomato. To control, soil drench with Copper-Oxy-Chloride @ 3 g per liter of water.

## Cucurbits

- Prevailing weather conditions are congenial for the incidence of Fruit Fly in Cucurbits. To control, spray Malathion @ 2ml or Profenophos @ 2ml per liter of water.

## Mango

- Stop the irrigation 15 days before harvesting of the fruits.
- Adopt following management practices to control fruit fly (frequently) in mango orchards at fruit development stage to ripening stage.
  - Maintain clean orchards.
  - Collect and destroy the affected fruits.
  - Spray 10000 PPM Neem based oil.
  - Arrange 6 fruit fly traps per acre (Malathion 2 ml + Methyl Eugenol 2 ml per liter of water) 200 ml in each plastic container and nailed to the tree branches.
- Prevailing weather conditions are congenial for the incidence Sooty Mould due to Hoppers and Powdery Mildew in Mango. To control,
  - Remove the weeds and keep the orchards clean
  - Install 40 yellower sticky traps per acre
  - Spray Imidachloprid @ 0.3 ml + Azadirachtin 1500 PPM @ 5ml + Hexaconazole @ 2 ml per liter of water at flowering stage.

Principal Scientist (Agro) &
Head